

గొల్లపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వెంకట్‌రెడ్డి

## బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మాటలు నమ్మొద్దు

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వెంకట్‌రెడ్డి

మాల్, నవంబర్ 28: బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు చెబుతున్న మాయ మాటలు నమ్మి ఓటర్లు మోసపోవద్దని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంకణాల వెంకట్‌రెడ్డి హెచ్చరించారు. మంగళవారం చింతపల్లి మండలంలోని గొల్లపల్లి, విరాట్‌నగర్, కుర్మేడులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా బ్యాలెట్ బాక్స్‌ను చూపుతూ ఓటును అడిగారు. పదేండ్లలో గ్రామాలు, తండాలు, పట్టణాల్లో అభివృద్ధి ఎలా జరిగిందో మీరే చూస్తున్నారు. మరింత అభివృద్ధి జరగాలంటే మళ్లీ కారు గుర్తుకు ఓటు వేసి రవీంద్రకుమార్‌ను గెలిపించాలని కోరారు. దేవరకొండ ఖిల్లాపై మళ్లీ గులాబీ జెండా ఎగురడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కేతావత్ బిల్యానాయక్, కంకణాల ప్రవీణా, ఎంపీటీసీ కంబం శ్వేతాశ్రీశైలంగౌడ్, నాయకులు అండెకారు అశోక్, చాంద్ పాషా, అండెకారు వెంకటేష్, నాదిరి రమేష్, శ్రీశైలం, పరమేష్, వెంకటయ్య పాల్గొన్నారు.



గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

## 'సౌభాగ్యలక్ష్మి'తో పేద మహిళలకు భరోసా

- ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ సతీమణి శ్యామల

డిండి, నవంబర్ 28: బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలో సౌభాగ్యలక్ష్మి పథకంతో ప్రతి నెల రూ.3వేలు పేద మహిళలకు భరోసా ఇస్తుందని ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సతీమణి శ్యామల అన్నారు. మంగళవారం మండలంలోని చెర్కుపల్లి గ్రామంలో ఎమ్మెల్యే రవీంద్రకుమార్ గెలుపు కోసం స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్యాస్ సిలెండర్ రూ.400కే, తెల్లరేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు ఆమె మహిళా ఓటర్లకు వివరించారు. ఈనెల 30న మీ అమూల్యమైన ఓటును కారు గుర్తుపై వేసి మరోసారి రవీంద్రకుమార్‌ను ఎమ్మెల్యే చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గోరెటి పుల్లమ్మ, పీఏసీఎస్ చైర్మన్ తూం నాగార్జున్ రెడ్డి, నాయకులు బత్తిని శ్రీనివాస్‌రెడ్డి, భగవం తరావు, బీఆర్ఎస్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

### ఇంటింటి ప్రచారం

దేవరకొండరూరల్: 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేయాలని వైస్ ఎంపీ సుభాష్ మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దేవేందర్, వెంకటయ్య, యాదయ్య, అక్షయ్ పాల్గొన్నారు.

### నడింబాయిగూడెంలో...

గుడిపల్లి : మండలంలోని నడింబాయిగూడెం గ్రామంలో సర్పంచ్ శీలం శేఖర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ అర్వపల్లి సరితానర్సింహ ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. బీఆర్ఎస్ నాయకులు చంద్రారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

### రవీంద్రకుమార్ గెలుపు కోసం..

డిండి: బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ గెలుపు కోసం బీఆర్ఎస్ నాయకులు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. మంగళవారం మండల కేంద్రంలో ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. సర్పంచ్ మేకలసాయమ్మ, నాయకులు శ్రీనివాసులు, గుర్రం రాములు, మేకలకాశన్న, శ్రీనివాస్ గౌడ్, ప్రమీల, ఈశ్వర్, మాధవ్‌గౌడ్, చెన్నయ్య, గోపాల్, జైపాల్ నాయక్, బాలయ్య, బాసిత్ పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబానికి బాసట

కొండమల్లేపల్లి, నవంబర్ 28: బీఆర్ఎస్ ఎన్నికల ప్రచార ర్యాలీలో గుండెపోటుతో మృతి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త అమృతమ్మ(51) కుటుంబానికి ఎమ్మెల్యే రవీంద్రకుమార్ రూ. లక్ష ఆర్థికసాయం అందించారు. మంగళవారం పట్టణంలో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ క్రమంలో ర్యాలీలో పాల్గొన్న పాతవూరుకు చెందిన కార్యకర్త అమృతమ్మకు గుండెపోటు వచ్చింది. హుటాహుటిన ఆసుపత్రికి తీసుకెళ్లగా ఆమె అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గుత్తా అమిత్‌రెడ్డి అమృతమ్మ ఇంటికెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆర్థికసాయం అందించడంతో పాటు పార్టీ తరపు నుంచి కూడా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

# కాంగ్రెస్ హామీలను నమ్మి ఓటేస్తే ఆగమే

- సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్
- కొండమల్లేపల్లిలో రోడ్‌షో



కొండమల్లేపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్, పక్కన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుత్తా అమిత్‌రెడ్డి, అంజయ్య, శ్రీనివాస్‌గౌడ్

కొండమల్లేపల్లి, నవంబర్ 28: కాంగ్రెస్ నాయకులు చెబుతున్న అమలు కాని హామీలను నమ్మి ఓటేస్తే ఆగం అవుతారని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం కొండమల్లేపల్లి మండల కేంద్రం జనసంద్రంగా మారింది. ఎన్నికల ప్రచారానికి వచ్చిన దేవరకొండ బీఆర్ఎస్ అభ్యర్థి రమావత్ రవీంద్రకుమార్‌కు స్థానికులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 50 ఏండ్ల కాలంలో కాంగ్రెస్ పాలనలో చేసిన అభివృద్ధి ఏమి లేదని విమర్శించారు. కాంగ్రెస్ పాలకులు నిర్లక్ష్యం వార్డుల్లో తాగునీటి గోస పడ్డామని, రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేశారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇంటింటికి నల్లాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పదేండ్లలో రాష్ట్రంలో ఆదర్శవంతమైన పాలన అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే



బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మహిళలు

దకుతుందన్నారు.కొండమల్లేపల్లి పట్టణం మరింత అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకు ఓటేసి తతను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుత్తా అమిత్ రెడ్డి, కడారి అంజయ్య యాదవ్, కుంబం శ్రీనివాస్‌గౌడ్, మారం రవీందర్ రెడ్డి, రమావత్ రమేష్‌నాయక్, జడ్పీటీసీ సరస్వతమ్మ, ఎంపీటీసీ వస్కుల తిరుపతమ్మ కాశయ్య, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్, మండల రైతుబంధు అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, జడ్పీటీసీ సలహాదారుడు పస్నూరీ యుగేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్, సర్పంచులు రమావత్ అరుణ శక్రునా యక్, గుండబోయిన లింగం యాదవ్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎలిమినేటి సాయి, కొడిదాల వెంకటయ్య, తొటపల్లి శ్రీను,గమ్మడవెల్లి జనార్ధన్, పెద్దిశెట్టి సత్యనారయణ, బోడ గిరి, ముశిని శేఖర్ యాదవ్, వరికుప్పల పాండు, వస్కుల శ్రీను, వస్కుల కాశయ్య, ముడావత్ పాండునాయక్, బావండ్ల దుర్గయ్య,మాడ్గుల యాదగిరి, దాచేపల్లి నరేందర్, అల్లుగల సైదిరెడ్డి, తొటపల్లి కిరణ్, కొడిదాల శ్రీను, పంగ లాలయ్య, వెంకటేష్, ఎండీ గౌస్, బీఆర్ఎస్ పార్టీ మండల మహిళ అధ్యక్షురాలు కలమ్మ, పట్టణ అధ్యక్షురాలు పద్మ, ధనమ్మ పాల్గొన్నారు.

### కేసీఆర్‌ను మూడో సారి సీఎం చేయాలి

దేవరకొండ: రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ గెలిపి, కేసీఆర్ మళ్లీ సీఎం అయితేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో 18వ వార్డులోని మాజీ బీసీ సెల్ అధ్యక్షుడు మాకం చంద్రమౌళి, 17వ వార్డులోని 50 మంది కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు సంక్షేమ పథకాలు అందాలంటే మూడో సారి కేసీఆర్‌ను సీఎం చేయాలని ఆయన కోరారు. దేవరకొండ నియోజకవర్గంలో కారు గుర్తుకు ఓటేసి అత్యధికంగా మెజార్టీ అందించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు హన్మంత్ వెంకటేశ్‌గౌడ్, జానీబాబ, వార్డు కౌన్సిలర్ వీరమోని అంజిగౌడ్, వైస్ చైర్మన్ రహత్‌అలీ, నీల రవికుమార్ తదితరులున్నారు.



దేవరకొండలో గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

## బీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలి

చందంపేట, నవంబర్ 28: ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు ఉమ్మడి చందంపేట మండలంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. మంగళవారం ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై అవగాహన కల్పించారు. నేరెడుగొమ్ము మండలంలోని కేతేపల్లి, తిమ్మాపురం, చందంపేట మండలంలోని చందంపేట, పెద్ద మూల, రేకుల గడ్డ, ముడుదండ్ల గ్రామాల్లో ప్రచారం చేపట్టారు. బీఆర్ఎస్ నాయకులు రవి, వెంకటయ్య, మున్నయ్యయాదవ్, దశరథం, గోపాల్‌రెడ్డి, శ్రీనివాస్, యాదయ్య, నర్సయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

### అన్ని రంగాల్లో అభివృద్ధి

కొండమల్లేపల్లి: సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని సర్పంచ్ పేట రమేష్ అన్నారు. మంగళవారం కొండమల్లేపల్లి మండలంలోని గాజీనగర్ గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరించారు. కారు గుర్తుపై ఓటేసి మరోసారి రవీంద్రకుమార్‌కు గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దశరథ, వార్డు సభ్యులు రమేస్, ఉషయ్యా, సోషల్ మీడియా ఆర్గనైజర్ పేట అజాద్, అశోక్ పాల్గొన్నారు.



కేతేపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



పెద్దమూలలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



కొండమల్లేపల్లిలో నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు